
@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | మంగళవారం 02, జనవరి 2024 | పేజీలు: 04

## జపాన్‌లో తీవ్ర భూకంపం

### చిగురుటాకులా వణికిన జపాన్..
### వరుసగా 21 భూకంపాలు..!

నేటి ఫోకస్ న్యూస్, బీజింగ్-జనవరి 01:

ద్వీప దేశం జపాన్ వరుస భూకంపాలతో నూతన సంవత్సరం గజగజలాడి పోయింది. స్థానిక కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో భూకంప లేఖినిపై 4.0 తీవ్రత కంటే అధిక స్థాయిలో ఏకంగా 21 భూకంపాలు నమోదయ్యాయి. దీంతో ఇషికావా ద్వీపకల్పంలో వాజిమా పోర్టులో 4.21 గంటల సమయంలో దాదాపు 1.2 మీటర్ల ఎత్తులో సునామీ అలలను గుర్తించారు. వాజిమాలో చాలా వీధులు, భవనాలు తీవ్రంగా మిగతా 2లో..

## మెట్రో, ఫార్మాసిటీలను రద్దుచేయం

### ఎల్‌బీనగర్ నుంచి శంషాబాద్‌కు మెట్రో పొడిగింపు

- అనుకూలంగా ఉండేలా స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాం
- ఎంజిబిఎస్ నుంచి పాతబస్తీ మీదుగా శంషాబాద్‌కు లైన్
- ఫార్మాసిటీని ప్రత్యేక క్లస్టర్‌గా అభివృద్ధి
- జర్నలిస్టుల సమస్యలకు త్వరలో పరిష్కారం
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి



నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జనవరి1:

మెట్రో పొడిగింపు, ఫార్మా సిటీలను రద్దు చేయమని, వాటిని స్ట్రీమ్‌లైన్ చేసి అందుబాటులోకి తీసుకుని వస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ రెండుకూడా గతంకన్నామిన్నగా ఉంటాయని అన్నారు. ఎంజీబీఎస్ నుంచి పాతబస్తీ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు మెట్రో లైన్ ఉంటుందని ముఖ్యమంత్రి మిగతా 2లో..



## నుమాయిష్-2024 ప్రారంభం

- సందర్శకులకు మాస్క్ కంపల్సరీ: సీఎం రేవంత్


నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జనవరి1:

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నుమాయిష్ సోమవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్ర మంలో మంత్రులు పొన్నం, శ్రీధర్‌బాబు (నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు కూడా) పాల్గొన్నారు. ఈసారి కూడా మిగతా 2లో..

## మద్యం అమ్మకాల్లో రికార్డు

3







## ఇస్రో మరో ఘనత

- పీఎస్ఎల్వీ-సీ58 రాకెట్ ప్రయోగం విజయవంతం
- ఆదిత్య మిషన్ సక్సెస్‌గా సాగుతోందన్న ఇస్రో ఛైర్మన్

శ్రీహరికోట, నేటి ఫోకస్ న్యూస్-జనవరి1:

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికింది. అంతరిక్ష ప్రయోగాల్లో అత్యంత క్లిష్టమైన కృష్ణ బిలాల అంటే బ్లాక్‌హోల్ అధ్యయనమే లక్ష్యంగా పీఎస్ఎల్వీ-సీ58 రాకెట్‌ను ప్రయోగించింది. ఏపీలోని శ్రీహరికోటలో ఉన్న సతీశ్‌ధావన్ రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి నిప్పులుచిమ్ముతూ రోదసీలోకి దూసుకెళ్లిన వాహకనౌక 21.5 నిమిషాల్లో నిర్దేశిత కక్ష్యలోకి అత్యాధునిక ఎక్స్‌పోశాట్ ఉపగ్రహాన్ని మిగతా 2లో..




## 71 లక్షల వాట్సాప్ అకౌంట్లపై వేటు

నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-జనవరి1:

మెటా సంస్థకు చెందిన ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ గతేడాది నవంబర్ నెలలో 71 లక్షలకు పైగా అకౌంట్స్‌ని బ్యాన్ చేసినట్లుగా తెలిపింది. 2023 నవంబర్ 1 నుంచి -30 మధ్య 71,96,000 ఖాతాలను బ్యాన్ చేసినట్లుగా వెల్లడించింది. ఇందులో మిగతా 2లో..



## పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కెటిఆర్ భోజనం

3

## క్రమక్రమంగా పెరుగుతున్న కరోనా.

2



నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పారకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU అనునిత్యం - ప్రజా పక్షం

# ఇస్రో మరో ఘనత

(మొదటి పేజీ తరువాయి..)

ప్రవేశపెట్టనుంది. దీంతోపాటు మరో పది ఉపగ్రహాలను నింగిలోకి మోసుకెళ్తున్నది. ఖగోళ శాస్త్రంలో సరికొత్త చరిత్రకు ఇస్రో నాంది పలుకబోతున్నది. ఇది భారత్ తొలి పొలారిమెట్రీ మిషన్ కాగా.. ప్రపంచంలో రెండోది. ఇంతకు ముందు ఈ తరహా మిషన్ అమెరికా చేపట్టింది. సవాళ్లతో కూడుకున్న పల్సర్‌లు, బ్లాక్‌హోల్ ఎక్స్ రే బైనరీలు, యాక్టివ్ గెలాక్సీ న్యూక్లియోలు, న్యూట్రాన్ స్టార్స్, నాన్ థర్మల్ సూపర్ నోవా అవశేషాలతో సహా విశ్వంలో గుర్తించబడిన 50 ప్రకాశవంతమైన మూలాలను ఎక్స్‌పోశాట్ అధ్యయనం చేయనున్నది. ఈ ఉపగ్రహాన్ని 500-700 కిలోమీటర్ల దూరంలో వృత్తాకార దిగువ భూ కక్ష్యలో ప్రవేశపెడుతారు. ఐదేండ్లపాటు సేవలందించనున్న ఎక్స్‌పోశాట్‌లో రెండు పేలోడ్స్ ఉన్నాయి. పాలీఎక్స్ (ఎక్స్-కిరణాలలో పొలారిమీటర్ పరికరం), ఎక్స్-రే స్పెక్ట్రోస్కోపీ, టైమింగ్ (ఎక్స్‌పెక్ట్-ఎక్స్‌స్పీఈసీటీ)ను అమర్చారు. పాలీఎక్స్‌ను రామన్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తయారు చేయగా, ఎక్స్‌పెక్ట్‌ను యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌కు చెందిన స్పేస్ ఆస్ట్రానమీ గ్రూప్ రూపొందించింది. ఖగోళ వస్తువులు, తోకచుకుల నుంచి సుదూర గెలాక్సీల వరకు సమాచారాన్ని ఎక్స్‌పోశాట్ సేకరించనున్నది. ఇకపోతే ఆదిత్య ఎల్1 మిషన్ సక్సెస్‌ఫుల్‌గా సాగుతోందని ఇస్రో చీఫ్ సోమనాథ్ తెలిపారు. నిర్దేశిత ఎల్ 1 పాయింట్ వద్దకు ఆదిత్య ఉపగ్రహం జనవరి ఆరో తేదీన చేరుకోనున్నట్లు ఇస్రో చీఫ్ వెల్లడించారు. ఇవాళ పీఎస్ఎల్వీ సీ58 ఎక్స్‌పోశాట్ మిషన్ ప్రయోగం తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఎక్స్‌పోశాట్ ద్వారా కృష్ణ బిల్వాల అధ్యయనం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఎక్స్ రే పోలారిమెట్రీ మిషన్ విశిష్టమైందని, ఈ మిషన్ అందించే డేటాను అధ్యయనం చేసేందుకు సుమారు 100 మంది శాస్త్రవేత్తలను కూడా రిక్రూట్ చేస్తున్నట్లు ఇస్రో చీఫ్ తెలిపారు. బ్లాక్ హోల్స్ గురించి ఆ శాస్త్రవేత్తలు ప్రత్యేకంగా స్టడీ చేయనున్నట్లు చెప్పారు.

# నుమాయిష్-2024 ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 15వ తేదీ వరకు నుమాయిష్ 2024 జరగనుంది. నుమాయిష్ కోసం ఈసారి 2,400 స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇక తెలంగాణలో కరోనా కేసులు కలవర పెడుతున్నాయి. నుమాయిష్‌కు పెద్ద ఎత్తున సందర్శకులు వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో.. మాస్కులు కచ్చితంగా ధరించి రావాలంటూ సందర్శకులను కోరుతున్నారు నిర్వాహకులు. ఈసారి నుమాయిష్ నేపథ్యంలో నగరంలో 45 రోజుల పాటు ఆ రూట్‌లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నారు. మరోవైపు సర్వీసులను ఎక్కువ సమయం నడిపేందుకు హైదరాబాద్ మెట్రో సిద్ధమైంది. ఇక మహాలక్ష్మి పథకం ఉచిత ప్రయాణాల నేపథ్యంలోనూ నాంపల్లి రూట్‌లో బస్సులకు ప్రయాణికుల తాకిడి పెరిగే అవకాశం కనిపిస్తోంది. నుమాయిష్‌కు టికెట్ ధరలు గతంలో మాదిరే ఉండనున్నాయి. గతేడాది 10 రూపాయలు పెంచి నుమాయిష్ టికెట్ ధర రూ.40గా నిర్ణయించారు. ఇప్పుడు కూడా టికెట్ ధర రూ.40 లుగా కొనసాగించనున్నారు. నుమాయిష్ సాధారణ రోజులలో సాయంత్రం 4 నుంచి రాత్రి 10.30 వరకు కొనసాగుతోంది. వీకెండ్స్,సెలవు దినాల్లో మాత్రం సాయంత్రం 4 నుండి రాత్రి 11 గంటల వరకు నుమాయిష్ ఎగ్జిబిషన్ కొనసాగుతుంది. ఈ సంవత్సరం నుమాయిష్ సందర్శన వేళలను నిర్వాహకులు పొడిగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నుమాయిష్ ను సందర్శించేందుకు మహిళలు, పిల్లలకు ప్రత్యేకంగా ఒక్కో రోజు కేటాయించనున్నారు. జనవరి 9న 'లేడీస్ డే' పేరుతో మహిళలను, 31న 'చిల్డ్రన్ స్పెషల్' పేరుతో పిల్లలను నుమాయిష్ ను సందర్శించేందుకు అవకాశం కల్పిస్తామని నిర్వహకులు తెలిపారు. నుమాయిష్ నిర్వహణ ద్వారా ప్రతీ ఏడాది సుమారు రెండు వేల మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పించడంతోపాటు సుమారు 30 వేల మంది విద్యార్థులకు విద్యావకాశం కల్పిస్తోంది నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ.

# కాంగ్రెస్ నేతల్లో నయా జోష్

## గాంధీభవన్‌లో సందడే సందడి

## నామినేటెడ్ పోస్టులపై ఆశావాహంతో నేతలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జనవరి1:**

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ నేతల్లో జోష్ కనిపిస్తుంది.. అయితే ఇన్ని రోజులు పార్టీ కోసం కష్టపడ్డ వారు.. నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురు చూస్తున్నారు.. దీంతోపాటే గాంధీభవన్‌లో సందడి నెలకొంది. నూతన సంవత్సరం సందర్భంగా ఒకరినొకు శుభకాంక్షలు తెలుపుకుంటూ కనిపించారు. మరోవైపు సిఎం రేవంత్ రెడ్డి కూడ ఆనామినేటెడ్ పోస్టుల భర్తీకి సంబంధించి హామీ ఇచ్చారు. పార్టీలో కష్టపడ్డవాఇకి పదవులు కల్పిస్తామని ప్రకటించారు. దీంతో పార్టీ నేతల్లో జోష్ నెలకొంది. త్వరలోనే నామినేటెట్ పోస్టులు భర్తీ చేస్తారన్న సమాచారంతో నేతల మధ్య పలు పోస్టుల కోసం రోజురోజుకు డిమాండ్ పెరుగుతుంది. గతంలో టికెట్ త్యాగాలు చేసిన వారు, పార్టీ కోసం కుటుంబాన్ని వదిలి పనిచేసిన వారు నామినేటెడ్ పోస్ట్ ల కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. గతంలో వారికి హామీ ఇవ్వడంతో .. ప్రస్తుతం ఆ పోస్టుల భర్తీ ఎప్పుడుంటుందా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎన్నికల సమయంలో చాలామంది నేతలు టికెట్ ఆశించారు.. సామాజిక సమీకరణాల నేపథ్యంలో సీనియర్ నేతలకు సైతం టికెట్లు రాలేదు. ఏ ఒక్క ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్ కి కూడా టికెట్ కేటాయించలేదు. దాదాపు 1,000 కి పైగా నేతలు టికెట్ కోసం దరఖాస్తులు చేసుకున్న ముఖ్య నేతలకు కూడా టికెట్ రాకపోవడంతో గతంలో వారికి ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో అందరి దృష్టి నామినేటెడ్ పోస్టులపైనే పడింది. నామినేటెడ్ పోస్టుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.. మరోవైపు గతంలో ఎంపీలు గా పని చేసిన వారు ఇతర ముఖ్యనేతలంతా ఎమ్మెల్యేగా గెలిచారు. మంత్రి పదవుల్లో ఉన్నారు. కావున చాలావరకు ముఖ్యనేతలకు వచ్చే లోకసభ ఎన్నికలకు కొత్తవారికి అవకాశం రానుంది. మరోవైపు ఎమ్మెల్సీలుగా కూడా చాలామందికి అవకాశం రాబోతుంది. వీటితోపాటు దాదాపు 100 మందికి పైగా నేతలు కార్పొరేషన్ చైర్మన్ ల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొన్ని రోజుల క్రితం 54 కార్పొరేషన్ చైర్మన్ల పదవులను రద్దు చేస్తూ జీవో జారీ చేశారు. అయితే కొత్త రిక్రూట్‌మెం ట్లు త్వరలోనే ఉండబోతున్నాయని వార్తలు వస్తుండటం తో చాలామంది నేతలు ఢిల్లీ స్థాయిలో లాబియింగ్ చేస్తున్నారు. ముఖ్య కార్పొరేషన్లనైన ఆగ్రో ఇండస్ట్రీస్, రైతుబంధు సమితి, మార్క్ఫెడ్, కోఆ పరేటివ్ సొసైటీ, ఫిషరీస్ సొసైటీ, డైరీ డెవలప్మెంట్, సివిల్ సప్లై కార్పొరేషన్, మీడియా అకాడమీ, పవర్, టెక్స్టైల్స్, వర్క్ బోర్డ్ , బేవరేజస్ కార్పొరేషన్ తదితర కీలక నామినేటెడ్ పోస్టులను ఆశిస్తున్నారు.

# మెట్రో, ఫార్మాసిటీలను రద్దు చేయం

(మొదటి పేజీ తరువాయి..)

ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం నాడు సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. మెట్రో, ఫార్మాసిటీలను రద్దు చేయడం లేదని.. ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని స్ట్రీమ్‌లైన్ చేస్తున్నామని చెప్పారు. ఎయిర్‌పోర్టుకి గత ప్రభుత్వం ప్రతిపాదించిన రూట్లతో పోలిస్తే ఇప్పుడు దూరం తగ్గుంతుందని అన్నారు. బిహెచ్ఇఎల్ నుంచి ఎయిర్‌పోర్టు వరకు 32 కిలోమీటర్లు వస్తుందన్నారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్, ఓవైసీస్ హాస్పిటల్ మీదుగా చాంద్రాయణగుట్ట వద్ద ఎయిర్‌పోర్టు కి వెళ్లే మెట్రోలైన్‌కి లింక్ చేస్తామన్నారు. మియాపూర్ నుంచి అవసరమైతే రామచంద్రపురం వరకు... అవసరమైతే మైండ్ స్పేస్ వరకు ఉన్న మెట్రోని ఫైనాన్సిల్ డిస్టిక్ట్ వరకు పొడిగిస్తాం. గచ్చిబౌలి ఏరియా నుంచి ఎయిర్‌పోర్టుకి మెట్రోకి వెళ్లేవారు దాదాపు ఉండరని చెప్పారు. తాము కొత్తగా ప్రతిపాదిస్తున్న మెట్రో లైన్స్ గత ప్రభుత్వం ప్రతిపాదించిన మొత్తం కంటే తక్కువ అవుతుందని తెలిపారు. ఫార్మాసిటీని అంచలంచలుగా రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రత్యేకంగా క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. జీరో కాలుష్యంతో ఈ క్లస్టర్లు ఏర్పాటు చేస్తామన్నారు. అక్కడి పరిశ్రమల్లో పనిచేసే వాళ్లకి అదే ప్రాంతాల్లో గృహనిర్మాణం కూడా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అక్కడి వాళ్లు ఎవ్వరు కూడా హైదరాబాద్ వరకు రాకుండా అన్ని ఏర్పాట్లు ఉండేటట్లు క్లస్టర్లు ఉంటాయని చెప్పారు. గతంలోని సీఎం క్యాంపు కార్యాలయాన్ని స్టేట్ గెస్ట్ హౌస్‌గా మారుస్తామన్నారు. యువతకు అవసరమైన స్కిల్స్ పెంచేందుకు ప్రత్యేక విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు కలిగిన ప్రముఖ పారిశ్రామిక వేత్తల ద్వారా ఈ స్కిల్స్‌పై శిక్షణ ఉంటుందన్నారు. సాధారణ డిగ్రీలకు ఉండే అర్హతలన్నీ ఉంటాయని.. స్కిల్స్ అదనంగా ఉంటాయని చెప్పారు. అక్కడ నుంచి బైటకి వెళ్లేవాళ్లకి క్యాంపస్‌లోనే ఎంపిక ఉంటుందన్నారు. విదేశాలకు వెళ్లే యువతకు ఓరియంటేషన్ ఇప్పిస్తామని.. ఆయాదేశాలకు అవసరమైన మ్యాన్ పవర్‌ను ప్రభుత్వం ద్వారా అందిస్తామని చెప్పారు. ఇందువల్ల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తామని చెప్పారు. యువతకు ఆసక్తి కలిగిన విభాగాల్లో శిక్షణ ఇప్పిస్తామని.. చాలా మంది సీనియర్ అధికారులు ప్రావీణ్యం కలిగిన వారికి శిక్షణ ఇప్పించే అవకాశం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.ఇప్పటికే అధికారాన్ని వికేంద్రీకరించామని తెలిపారు. మంత్రులను ఉమ్మడి జిల్లాలకు ఇన్‌చార్జిలుగా బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. 100 బెడ్స్ ఆస్పత్రి ఉన్న చోట నర్సింగ్ కళాశాల ఉంటుందన్నారు. 3వ తేదీన పీసీసీ విస్తృతస్థాయి సమావేశం ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు పదవులు ఇస్తామన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారితో నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామన్నారు. తనకు దగ్గర, బంధువులనో పదవులు ఇచ్చేది ఉండదన్నారు. తాను ఏది చేసినా విస్తృతస్థాయి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పదవులు భర్తీ చేస్తానని చెప్పారు. పార్టీ కోసం పని చేసిన వారికీ పదవులు ఇస్తామన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ భర్తీ చేసిన తర్వాత జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. హైదరాబాద్ కమిషనరేట్లకు కమిషనర్లను నియమించామని వారికీ అవసరమైన మ్యాన్‌పవర్‌ను వాళ్లే ఎంపిక చేసుకుంటారని చెప్పారు. శాఖలకు ప్రతిభ కలిగిన అధిపతులను నియమిస్తానని వాళ్ల పరిధిలో అవసరమైన అధికార్లను నియమించుకుని యంత్రాంగం సక్రమంగా పనిచేసేటట్లు చూసుకోవాలని సూచించారు. అధికార్ల నియామకాల్లో సామాజిక న్యాయం కూడా జరిగేట్లు చూస్తామన్నారు. సంస్కరణలు తీసుకొచ్చే పనిలో ఉన్నట్లు తెలిపారు. తన వద్ద చెప్పేది ఒకటి చేసేది ఒకటి ఉండదన్నారు. జర్నలిస్టులకు సంబంధించి సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని.. ఇప్పటి నుంచి వందరోజుల్లో పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# జపాన్‌లో తీవ్ర భూకంపం

(మొదటి పేజీ తరువాయి..)

దెబ్బతిన్నాయి. కొన్నిచోట్ల రహదారులపై భారీగా పగుళ్లు ఏర్పాడ్డాయి. మరికొన్ని చోట్ల సునామీ అలలు అత్యధికంగా ఐదు మీటర్ల ఎత్తు వరకు రావచ్చని హెచ్చరికలు జారీ చేశారు. దాదాపు 36 వేల ఇళ్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. హొక్కాయిడో నుంచి నాగసాకి వరకు సునామీ ముప్పు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. భూకంప కేంద్రానికి సమీపంలోని ప్రధాన హైవేలను మూసివేసినట్లు అధికారులు ప్రకటించారు. ఇషికావాలోని ప్రధాన అణువిద్యుత్తు కేంద్రం మాత్రం ఇప్పటి వరకు సురక్షితంగానే ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. గతేడాది మే నెలలో జపాన్‌లో దాదాపు రిక్టర్ స్కేల్‌పై 6.5 తీవ్రతతో భూకంపం వచ్చింది. అప్పట్లో 13 మంది గాయపడగా.. ఒకరు మృతి చెందారు. అప్పుడు కూడా భూకంప కేంద్రం ఇషికావా ప్రాంతంలోనే ఉంది. తాజాగా వచ్చిన భూకంపం 1983లో వచ్చిన సీ ఆఫ్ జపాన్ భూకంపంతో పోలిఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అప్పట్లో ఈ భూకంపంలో 104 మంది పౌరులు మరణించగా.. 324 మంది తీవ్రంగా గాయపడ్డారు.

**జపాన్‌లో అత్యధిక భూకంపాలు..**

జపాన్‌లో ఏటా సగటున 5 వేల చిన్నాపెద్దా భూకంపాలు వస్తుంటాయి. అక్కడి ప్రజలు వీటిని ఎదుర్కోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. జపాన్ పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్‌లో ఉంటుంది. 40వేల కిలోమీటర్ల పొడవైన ఈ రింగ్ ఆఫ్ ఫైర్‌లో 450 అగ్నిపర్వతాలున్నాయి. అందులో మెజారిటీ అగ్నిపర్వతాలు జపాన్‌లోనే కనిపిస్తాయి. అవి నిరంతరం క్రియాశీలకంగా ఉంటాయి. జపాన్ 4 కాంటినెంటల్ ప్లేట్స్ చర్యలతో సంబంధం కలిగి ఉంది. ద పసిఫిక్, ద ఫిలిప్పీన్, ద యురేసియన్, ద నార్త్ అమెరికా ప్లేట్‌లు తరచూ కదులుతూ ఉంటాయి. దాంతో భూమి కదిలి భూప్రకంపనలు, భూకంపాలు వస్తుంటాయి. ఇవే కాకుండా జపాన్ ట్రెంచ్‌గా పిలుస్తున్న జపనీస్ అగాధం కూడా భూకంపాలు రావడానికి మరో కారణం. పసిఫిక్ వాయువ్య ప్రాంతంలోని ఈ సముద్ర అగాధం 800 మీటర్ల లోతులో ఉంటుంది. అందులో కదలికలు ఏర్పడినప్పుడు భూకంపాలు, సునామీలు వస్తుంటాయి.

**ఎరుపెక్కిన ఎర్రసముద్రం**

భూకంపంతోపాటు, సునామీ వస్తే టోక్యో నగరంలోకి భారీగా నీరు వస్తుంది. ఆ నీటిని మళ్లించేందుకు నగర శివారులో పెద్ద టన్నెల్స్‌ను ఏర్పాటు చేశారు. తుపానులు, వరదల కారణంగా వచ్చిన నీరు మొత్తం ఈ టన్నెళ్ల ద్వారా ఎడో నదిలోకి మళ్లిస్తారు.

**భారత రాయబార కార్యాలయం ఎమర్జెన్సీ రూమ్**

జపాన్‌లో భూకంప తీవ్రత కారణంగా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ క్రమంలో టోక్యోలోని భారత రాయబార కార్యాలయం ఎమర్జెన్సీ కాంటాక్ట్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ఇందుకోసం భారత రాయబార కార్యాలయ సిబ్బంది ఫోన్ నంబర్లు, మెయిల్ ఐడీలతో ఒక ప్రకటన విడుదల చేసింది. భూకంపం, సునామీకి సంబంధించిన సమాచారం కోసం ఎవరైనా సంప్రదించవచ్చని తెలిపింది. స్థానిక ప్రభుత్వ సూచనలు పాటించాలని ప్రకటనలో సూచించింది.

## దేశంలో పెరుగుతున్న

# కరోనా

## తాజాగా 636 కేసులు నమోదు

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-జనవరి1:**

దేశంలో కరోనా వైరస్ కేసులు క్రమంగా పెరుగు తున్నాయి. దేశవ్యాప్తంగా తాజాగా 636 కేసులు నమోదు అయ్యాయి. ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 4వేల 394కు పెరిగిందని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. గడిచిన 24 గంటల్లో కరోనాతో ముగ్గురు మరణించారు. కేరళలో ఇద్దరు, తమిళనాడులో ఒకరు మృతిచెందినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. గత వారంలో రోజుల కరోనా కేసులను పరిశీలిస్తే రోజురోజుకు కరోనా కేసులు క్రమంగా పెపెరుగుతున్నాయని కేంద్ర ఆరోగ్య శాఖ చెబుతోంది. ప్రస్తుత ఎన్ ఫెక్షన్ కేసులకు ప్రధాన కారణం కొత్త వేరియంట్ జెఎన్1 అని డాక్టర్లు అంటున్నారు. అయితే ఇటీవల నమోదు అయిన కరోనా కేసుల్లో అత్యంత తీవ్ర ప్రభావం చూపేవి కావని... రోగులు త్వరగా కోలుకుంటున్నారని చెబుతున్నారు. చాలా మందిలో తేలికపాటి లక్షణాలు కనిపిస్తున్నా యని చెబుతున్నారు. ఈ క్రమంలో కరోనా కొత్త కేసులు పెరుగుతున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు. బయటికి వెళ్లే సమయంలో తప్పనిసరిగా మాస్కులు ధరించాలని సూచిస్తున్నారు. 2019లో మొదలైన కరోనా.. ఇంకా దేశాన్ని విడిచి పోలేదని.. దాని ప్రభావం ఇంకా ఉందని అంటున్నారు. నాలుగేళ్లు గా దేశవ్యాప్తంగా 4.5 కోట్లు మంది కరోనా బారిని పడ్డారు. 5.3 లక్షల మందికి పైగా చనిపోయారు.

## అజహ్ మసూద్‌పై

# బాంబుదాడి?

**లాహోర్-జనవరి1:**

వరల్డ్ మోస్ట్ వాంటెండ్ ఉగ్రవాది మసూద్ అజహార్(55) మృతి చెందాడని ప్రచారం సాగుతోంది. ఉదయం గుర్తు తెలియని దుండగులు జరిపిన బాంబు దాడిలో మసూద్ చనిపోయినట్లు సమాచారం. 1999లో కాందహార్ విమాన హైజాక్ జరిగింది ఇతని విడుదల కోసమే. భారత పార్లమెంట్‌పై 2001లో జరిగిన దాడితో పాటు 2008 ముంబై దాడులు, 2016లో పఠాన్‌కోట్ దాడి, 2019 పుల్వామా దాడులకు కారణమైన జేషే మహమ్మద్ సంస్థను స్థాపించింది అజహారే. మహమద్ మసూద్ అజహార్ అల్వీ.. ఉగ్రసంస్థ జైషే మహమ్మద్ స్థాపకుడు. సోమవారం ఉదయం భవల్‌పూర్ మసీదు నుంచి తిరిగి వెళ్తున్న క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు అతనిపై బాంబు విసిరినట్లు కథనాలు వెలువడుతున్నాయి. మసూద్ అజహార్ మృతిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మరోవైపు పాక్‌లో గత కొంతకాలంగా ఉగ్రవాదులు.. ఉగ్ర సంస్థల నేతలు మిస్టరీ పరిస్థితుల్లో మృతి చెందుతున్న సంగతీ తెలిసిందే. పాక్ పంజాబ్ రాష్ట్రంలో ఓ విద్యావంతుల కుటుంబంలో పుట్టిన అజహార్.. కశ్మీర్ స్వేచ్ఛ పేరిట ఉగ్ర కార్యకలాపాలకు దిగాడు.బ్రిటన్‌కు జిహాదీని పరిచయం చేసింది ఇతనే. భారత్ ఇతన్ని అరెస్ట్ చేస్తే.. ఇతని విడుదల డిమాండ్‌తో ఏకంగా విమానం హైజాక్ చేశారు. కాందహార్ హైజాక్ ఘటనగా భారత్‌కు ఒక మాయని మచ్చగా మిగిలిపోయింది. జైల్లో ఉన్నప్పుడు అమెరికా దర్యాప్తు సంస్థలు.. ఇంటర్‌పోల్ సైతం ఇతన్ని గతంలో ప్రశ్నించాయి. 2019, మే 1వ తేదీన ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఇతన్ని అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. 1994లో అజహార్ ఫేక్ ఐడీ మీద శ్రీనగర్‌కు చేరుకున్నాడు. అక్కడ రెండు వర్గాల మధ్య ఉద్రిక్తతలను రెచ్చగొట్టే యత్నం చేయాలనుకున్నాడు. అయితే భారత భద్రత బలగాలు ఫిబ్రవరిలో అనంతనాగ్ జిల్లా ఖానాబల్ దగ్గర అజహార్‌ను అరెస్ట్ చేశాయి. అప్పటి నుంచి పాక్ ప్రేరేపిత ఉగ్రసంస్థలు అతన్ని బయటకు రప్పించే ప్రయత్నాలు చేస్తూ వచ్చాయి. చివరకు.. 1999 డిసెంబర్‌లో మసూద్ అజహార్ సాను భూతి పరులు ఇండియన్‌ఎయిర్‌లైన్స్ విమానం 814ను హైజాక్ చేసి కాందహార్‌కు తరలించారు. ఆ సమయంలో కాందహార్ పాక్ ఐఎస్ఐ మద్దతుతో తాలిబన్ల ఆధీనంలో ఉండేది. అయితే ఈ కిడ్నాప్ వ్యవహారానికి అజహార్ సోదరుడు అబ్దుల్ రౌఫ్ అజహార్ నేతృత్వం వహించాడు.

## 71 లక్షల వాట్సాప్ అకౌంట్లపై

# వేటు

(మొదటి పేజీ తరువాయి..)

దాదాపు 19,54,000 ఖాతాలపై ముందుగానే ఫిర్యాదులు వచ్చినట్లుగా తెలిపింది. భారత ఐటీ నిబంధనలను అనుసరించి ఈ చర్యలు తీసుకున్నట్లుగా వాట్సాప్ వెల్లడించింది. భారతీయ ఖాతాలుగా చెలామణీ అవుతూ.. ?91 కోడ్‌లేని ఖాతాలపై కూడా నిషేధం విధించినట్లు తెలిపింది. భారత్ లో 500 మిలియన్లకు పైగా యూజర్స్ ను కలిగి ఉన్న వాట్సాప్.. యూజర్లకు మెరుగైన సేవలు అందించడంలో భాగంగా వారి వ్యక్తిగత డేటాకు ఎలాంటి భంగం వాటిల్లకుండా ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్‌తో భద్రత కల్పిస్తుంది. ఐటీ నిబంధనల ప్రకారం 50 లక్షల యూజర్లు ఉన్న ప్రతి సోషల్ మీడియా సంస్థ నెలవారీ రిపోర్ట్‌ను పబ్లిష్ చేయాల్సి ఉంటుంది. యూజర్స్ నుంచి వచ్చే ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారనే వివరాలను పొందుపరాచాల్సి ఉంటుంది.

## 16సార్లు న్యూఇయర్ వీక్షించిన వ్యోమగాములు

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ, జనవరి1:** ఆనందోత్సాహాలు, బాణసంచా వెలుగుల మధ్య ప్రపంచవ్యాప్తంగా ప్రజలు కొత్త సంవత్సరాన్ని స్వాగతించారు. అదే సమయంలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న వ్యోమగాములు 2024కు వినూత్నంగా ఆహ్వానం పలికారు. వారు ఒకే న్యూఇయర్‌ను 16 సార్లు సెలబ్రేట్ చేసుకున్నారు. ఐఎస్ఎస్.. భూమి చుట్టూ రోజుకు 16సార్లు భ్రమిస్తుంది. ప్రతి 92.9 నిమిషాలకు ఒకసారి భూమిని చుట్టివస్తుంది. ప్రతిసారి భూమిపై ఉన్న 90 శాతం జనాభాను కవర్ చేస్తుంది. ఐఎస్ఎస్‌లో ఉన్న వ్యోమగాములకు 12 గంటల పగలు, 12 గంటల రాత్రి ఉంటుంది. భ్రమణంలో భాగంగా వారు 45 నిమిషాల పగలు, 45 నిమిషాల రాత్రిని చూస్తారు. దాంతో వారు ఒకరోజులోనే 16 సూర్యోదయాలు, 16 సూర్యాస్తమయాలు వీక్షిస్తారు. అలా 16 భ్రమణాల్లో పదేపదే న్యూ ఇయర్‌ను వీక్షించారు. ఈ అంతరిక్ష కేంద్రాన్ని 15 దేశాలు కలిసి నిర్వహిస్తున్నాయి. 2000 సంవత్సరం నుంచి అక్కడకు వ్యోమగాములు వెళ్తూనే ఉన్నారు. ఆరు పడగ గదుల ఇల్లు పరిమాణం కంటే పెద్దగా ఉండే ఈ స్టేషన్‌లో సాధారణంగా ఏడుగురు వ్యోమగాములు పనిచేస్తుంటారు. దాదాపు రెండు సంవత్సరాల(665 రోజులు) పాటు స్పేస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించిన వ్యక్తిగా 2017లో అమెరికా వ్యోమగామి పెగ్గీ విట్సన్ రికార్డు సృష్టించారు.

# కొత్త సంవత్సరంలో రాజకీయ సవాళ్లు

**ఎస్ఆర్ న్యూస్, విజయవాడ-జనవరి1:**

2024 తెలుగు రాష్ట్రాల్లో అన్ని పార్టీలకు పెద్ద పరీక్ష పెట్టబోతోంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఇది మరింత టెన్షన్ పెట్టనుంది. రాబోయే ఎన్నికలు అన్ని పార్టీలకు ఓ పరీక్షగా చెప్పువచ్చు.కొత్త ఆశలతో మరింత మంచి జరగాలన్న ఆకాంక్షతో కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో రాజకీయ పార్టీలకు కొత్త ఎలా ఉండబోతోందుందనే చర్చ సాగుతోంది. ఈ సంవత్సరం ఎన్నో విజయాలు సాధించాలని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోట్ల మంది ఆశిస్తున్నారు. సామాన్యులకు ఎన్ని ఆశలు ఆశయాలు ఉన్నప్పటికీ రాజకీయ పార్టీలకు మాత్రం 2024 మరిచిపోలేని సంవత్సరంగా మిగిలి పోనుంది. రాబోయే ఎన్నికలు అన్ని పార్టీలకు జీవన్మరణ సమస్యగా మారుతున్నాయి. అందుకే వ్యూహ ప్రతివ్యూహాలతో ఇప్పటికే రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు. అధికారంలో ఉన్న వైఎస్ఆర్‌సీపీకి 2024 ఎన్నికలు సవాల్‌గా మారనున్నాయి.అన్నింటి కంటే ఇంకో పెద్ద సమస్య జగన్‌ను వెంటాడనుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. షర్మిల కాంగ్రెస్‌లో చేరిన తర్వాత ఏపీ పీసీసీ చీఫ్ అయితే మాత్రం జగన్ మరింత ఇరకాటంలో పడతారని చెప్పుకుంటున్నారు. ప్రస్తుతానికి ఇది ప్రచారమే అయినా ఒకట్రెండు రోజుల్లో దీనిపై క్లారిటీ రాబోతోంది.

## మాజీ ఎమ్మెల్యే కందాలపై

# కేసు నమోదు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జనవరి1:**

బంజారాహిల్స్‌లో ఓ స్థలానికి సంబంధించిన వ్యవహారంలో షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డిపై బంజారాహిల్స్ ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం.3లో ఎ÷-లాట్ నంబరు 8-సీ పేరుతో ఉన్న 2,185 చదరపు మీటర్ల ప్రభుత్వ భూమిని 'దీప్తి అవెన్యూ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థకు చెందిన ఉపేందర్‌రెడ్డితో పాటు ఇతరులు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారు. గతంలో ఎ÷-లాట్ నం.8-డీలో షౌకతున్నీసా పేరుతో ఉన్న స్థలాన్ని కొనుగోలు చేసిన ఉపేందర్‌రెడ్డి '8-సీ'లో స్థలాన్ని తమదిగా చెబుతున్నారు. ఈ సర్వే నంబరులో మొత్తం 2.25 ఎకరాలు ఉండగా అందులో అత్యధిక భాగం షౌకత్‌నగర్ బస్తీగా ఏర్పడగా 2,185 చదరపు మీటర్ల ప్రభుత్వ స్థలం ఖాళీగా ఉంది. ఈ స్థలంలో అవెన్యూ సంస్థ గతంలోనూ నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నించగా అప్పటి తహసీల్దార్ స్థలాన్ని ప్రభుత్వ అధీనంలోకి తీసుకుని ల్యాండ్ బ్యాంక్‌లో ఉంచారు. దీనిపై సంస్థ ప్రతినిధులు కోర్టును ఆశ్రయించగా యథాతథస్థితిని కొనసాగించాలని 2010లో కోర్టు ఆదేశించింది. కాగా, శనివారం తహసీల్దార్ అనితారెడ్డి విధుల్లో భాగంగా స్థలాన్ని పరిశీలించగా ప్రభుత్వ భూమి బోర్డు తొలగించి, షెడ్లు నిర్మించి వైన్‌షాప్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. బంజారాహిల్స్ పోలీసుల సహకారంతో శనివారం రాత్రి తహసీల్దార్‌తో పాటు సిబ్బంది అక్కడికి చేరుకొని అక్రమ నిర్మాణాలన్నింటినీ సీజ్ చేశారు. తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదుతో ఉపేందర్‌రెడ్డి తదితరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కార్యకర్తలంతా కష్టపడాలి: వి.హనుమంతరావు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జనవరి1:**

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరుగ ుతున్న అన్యాయాన్ని జిల్లాలో సమావేశాలు పెట్టి కేసీఆర్ పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతని రేవంత్‌రెడ్డి బయటకు తెచ్చారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు చెప్పారు. ప్రజల కు మా మీద నమ్మకం ఉందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్ని కల్లో మెజారిటీ సీట్లు సోనియా గాంధీకి అప్పగించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడానికి అందరం కష్టపడాలని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి అందరికీ న్యాయం చేస్తారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు తొందర పడుతున్నారని.. బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు 3 ఎకరాలు, ఇంటికో ఉద్యోగం అన్నారు ఏ ఒక్కటైన నెరవేర్చారా అని ప్రశ్నించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నార న్నారు. ధరణి పేరు మీద పేదల భూములను కేసీఆర్ ప్రభుత్వం లాక్కుందని మండిపడ్డారు. తాము ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేరుస్తామని హనుమంతరావు పేర్కొన్నారు. వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల ఏపీ రాజకీయాల్లో రాణిస్తారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు వ్యాఖ్యానించారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... షర్మిల ఏపీలో బాగా పని చేస్తారని చెప్పారు.

## టెస్టు, వన్డే క్రికెట్ నుంచి తప్పుకోనున్న

# డేవిడ్ వార్నర్



ఆస్ట్రేలియా సీనియర్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ సం?చలన నిర్ణయం తీసుకున్నాడు. ఇప్పటికే తన కెరీర్‌లో చివరి టెస్టు ఆడేందుకు సిద్ధమైన వార్నర్.. వన్డే క్రికెట్‌కు సైతం రిటైర్మెంట్ ప్రకటించాడు. 2023 వన్డే ప్రపంచకప్ గెలిచిన ఈ తరుణమే ఆటకు ముగింపు పలకడానికి సరైన సమయంగా భావిస్తున్నట్లు వార్నర్ తెలిపాడు. తన నిర్ణయం వల్ల కొత్త వారికి అవకాశాలు లభిస్తాయన్నాడు. అయితే పాకిస్తాన్ వేదికగా జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆస్ట్రేలియాకు ఓపెనర్ అవసరమైతే మాత్రం తాను అందుబాటులో ఉంటానని దేవ్ భాయ్ తెలిపాడు. సోమవారం సిడ్నీ గ్రౌండ్‌లో డేవిడ్ వార్నర్ మీడియాతో మాట్లాడుతూ%ొ% 'నేను వన్డే క్రికెట్ నుండి కూడా రిటైర్ అవుతున్నాను. వన్డే ప్రపంచకప్ గెలవడం, అందులోనూ భారతదేశంలో గెలుపొందడాన్ని ఓ భారీ విజయంగా భావిస్తున్నాను. ఈ తరుణమే వన్డేలకు ముగింపు పలకడానికి సరైన సమయంగా భావిస్తున్నా. నా నిర్ణయం వల్ల కొత్త వారికి అవకాశాలు లభిస్తాయి. టెస్టు, వన్డే క్రికెట్ నుంచి తప్పుకోవడం వల్ల ఫ్రాంఛైజీ లీగ్‌లలో ఆడేందుకు ఎక్కువ సమయం లభిస్తుంది. త్వరలో ఛాంపియన్స్ ట్రోఫీ ఉందని తెలుసు. గత రెండేళ్లలో నేను మంచి క్రికెట్ ఆడుతున్నా. రిటైర్మెంట్ ప్రకటించినప్పటికీ ఫిట్‌నెస్‌గా ఉండేందుకు ప్రయత్నిస్తా. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియాకు ఓపెనర్ అవసరం అయితే అందుబాటులో ఉంటా' అని తెలిపాడు. ఈవారం పాకిస్థాన్‌తో జరగనున్న ఫైనల్ టెస్ట్ మ్యాచ్ డేవిడ్ వార్నర్ కెరీర్‌లో చివరిది. 2009 జనవరి 18న హెూబర్ట్‌లో దక్షిణాఫ్రికాపై ఆస్ట్రేలియా తరపున వన్డే అరంగేట్రం చేసాడు. చివరి వన్డే మ్యాచ్ 2023 నవంబర్ 19న అహ్మదాబాద్‌లో ఆడాడు. ఆసీస్ తరపున 161 వన్డేలు ఆడిన వార్నర్.. 6,932 పరుగులు చేశాడు. 2015 మరియు 2023లో వన్డే ప్రపంచకప్ టైటిల్‌ను గెలుచుకున్న ఆస్ట్రేలియా జట్టులో సభ్యుడు. 2015 వన్డే ప్రపంచకప్‌లో ఎనిమిది మ్యాచ్‌లలో 345 పరుగులు చేశాడు. 2019 వన్డే ప్రపంచకప్‌లో 647 పరుగులు చేసిన వార్నర్.. 2023 వన్డే ప్రపంచకప్‌లో 528 పరుగులు చేశాడు.

# రెండో టెస్ట్‌కు సిద్ధమవుతున్న టీమిండియా



కేప్ టౌన్ వేదికగా భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య రెండో టెస్ట్ మ్యాచ్ జరగనుంది. జనవరి 3 నుంచి మ్యాచ్ ప్రారంభంకానుంది. ఇందుకోసం టీమిండియా కసరత్తు ప్రారంభించింది. సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో భారత్ ఓటమిపాలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రెండో టెస్ట్ లో విజయం సాధించాలనే ఉద్దేశంతో టీమ్ రంగంలోకి దిగనుంది. ఇదిలా ఉంటే.. కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్‌లో భారత్ రికార్డు బాగోలేదు. దక్షిణాఫ్రికాతో ఇక్కడ జరిగిన ఒక్క టెస్టు మ్యాచ్‌లో కూడా టీమిండియా గెలవలేదు.కేప్ టౌన్ వేదికగా దక్షిణాఫ్రికాతో భారత్ ఇప్పటివరకు 6 టెస్టు మ్యాచ్‌లు ఆడింది. ఈ సమయంలో టీమిండియా 4 మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసింది. కాగా రెండు మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. కేప్ టౌన్ వేదికగా ప్రారంభమయ్యే మ్యాచ్ లో భారత్ సవాల్ చేయడం అంత సులువు కాదు. టీమిండియాలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శ్రేయాస్ అయ్యర్ లాంటి గొప్ప ఆటగాళ్లున్నప్పటికీ.. గత మ్యాచ్‌లో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. కేఎల్ రాహుల్ తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో 4 పరుగులు చేసి అవుటయ్యాడు. 1993లో కేప్‌టౌన్‌లో దక్షిణాఫ్రికాతో టీమిండియా తన తొలి టెస్టు మ్యాచ్ ఆడింది. ఆ మ్యాచ్ డ్రా అయింది. ఆ తర్వాత 1997లో జరిగిన మ్యాచ్‌లో భారత్ 282 పరుగుల తేడాతో ఓటమి చెందింది. 2007లో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 5 వికెట్ల తేడాతో ఓడిపోయింది. 2011లో ఆడిన మ్యాచ్ కూడా డ్రా అయింది. ఆ తర్వాత 2018, 2022లో ఆడిన మ్యాచ్‌ల్లోనూ భారత జట్టు ఓడిపోయింది. మరోసారి ఈ జట్ల మధ్య పోటీ నెలకొంది.

## ప్రాక్టీస్ మ్యాచుల్లో ...

# మేం కూడా ఆడతాం



దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో భారత్ ఇన్నింగ్స్ తేడాతో ఓడిన విషయం తెలిసిందే. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో తేలిపోయిన రోహిత్ సేన ఆతిథ్య జట్టు చేతిలో దారుణ ఓటమిని మూటకట్టుకుంది. ఈ టెస్టుకు ముందు సరైన సన్నద్ధత లేకపోవడం వల్లే భారత్ ఓడిపోయిందనే విమర్శలు వచ్చాయి. వాటిని కెప్టెన్ రోహిత్ శర్మ కొట్టిపడేశాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్ ప్రాక్టీస్ టెస్టులతో పెద్దగా ఉపయోగం ఉండకపోవచ్చని అభిప్రాయపడ్డాడు. ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లోనూ అవసరమైన తరహాలో పిచ్‌లు ఉంటే ఒకే అని.. అప్పుడు తాము కూడా బాగా ఆడతామని రోహిత్ చెప్పుకొచ్చాడు. ఇంట్రా స్క్వాడ్ పోటీల కోసం ప్రాక్టీస్ మ్యాచ్‌లను నిలిపివేయడంపై వచ్చిన ప్రశ్నలపై టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. 'గత 4-5 ఏళ్లలో మేం చాలా ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఆడాం. ఫస్ట్‌క్లాస్ టెస్టులు కూడా ఆడాం. అయితే అసలైన టెస్టు మ్యాచ్‌ల కోసం వినియోగించే పిచ్‌లను ఈ ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో వాడరు. అందుకే మేం అలాంటి వాటికి దూరంగా ఉండి మాకు అవసరమైన విభాగాలపై దృష్టి పెట్టాం. మాకు అనుకూలమైన పిచ్‌ను తయారు చేయించుకుని ప్రాక్టీస్ చేశాం' అని రోహిత్ తెలిపాడు.'గతంలో మేం ఆస్ట్రేలియాకు వెళ్లినప్పుడు, 2018 దక్షిణాఫ్రికా పర్యటనలోనూ అనుకూలమైన పిచ్‌ను తయారు చేయించుకుని ప్రాక్టీస్ చేశాం. ప్రాక్టీస్ పిచ్‌లపై బంతి ఎక్కువగా బౌన్స్ కాదు. అయితే అసలు మ్యాచ్‌ల్లో మాత్రం బంతి తలపైకి వస్తుంది. ఇలాంటి అంశాలు ఉంటాయి కాబట్టే.. మాకు అవసరమైన తరహాలో పిచ్‌లు తయారు చేయించుకుని ప్రాక్టీస్ చేశాం. ప్రాక్టీస్ మ్యాచుల్లోనూ అలాంటి పిచ్‌లు ఉంటే ఒకే.. మేం కూడా ఆడతాం' అని భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ చెప్పాడు. జనవరి 3న దక్షిణాఫ్రికా, భారత్ జట్ల మధ్య రెండో టెస్ట్ ఆరంభం అవుతుంది.

# వన్డే ఫార్మాట్‌లో ఈ ఏడాది అత్యధిక వికెట్ల జాబితాలో మహ్మద్ షమీ

కొద్ది గంటల్లో 2023 సంవత్సరం ముగియబోతోంది. న్యూ ఇయర్ రాక కోసం ప్రపంచం మొత్తం ఎదురుచూస్తోంది. ఇప్పటికే న్యూజిల్యాండ్‌లో నూతన సంవత్సర వేడుకలు మొదలయ్యాయి. కొత్త సంవత్సరం రాకముందే, ప్రతి ఒక్కరూ 2023 సంవత్సరంలో సాధించిన పెద్ద విజయాలు, విజయాలను తెలుసుకోవాలనుకుంటున్నారు. క్రికెట్ పరంగా చూస్తే ఈ ఏడాది చాలా బాగుంది. ఈ ఏడాది వన్డే ఫార్మాట్‌లో భారత బౌలర్ల ఆధిపత్యం కనిపించింది. మహ్మద్ సిరాజ్ లేదా కుల్దీప్ యాదవ్ ఇద్దరూ బ్యాట్స్‌మెన్‌లకు చుక్కలు చూపించారు.

**2023లో వన్డేల్లో అత్యధిక వికెట్లు తీసిన టాప్ 5 బౌలర్లు..**



**5. షాహీన్ షా అఫ్రిది..**

ఈ ఏడాది వన్డేల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో పాకిస్థాన్ స్టార్ బౌలర్ షాహీన్ షా అఫ్రిది ఐదో స్థానంలో నిలిచాడు. 2023లో 21 వన్డే మ్యాచ్‌లు ఆడిన అఫ్రిది 42 వికెట్లు పడగొట్టాడు. 54 పరుగులిచ్చి 5 వికెట్లు తీయడం షాహీన్ అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచింది.

**4. సందీప్ లామిచానే..**

నేపాల్‌కు చెందిన ఈ స్పిన్ బౌలర్‌కు 2023 సంవత్సరం కెరీర్ పరంగా బాగుంది. 21 వన్డే మ్యాచ్‌లు ఆడిన సందీప్ 43 వికెట్లు పడగొట్టాడు. 25 పరుగులకు 5 వికెట్లు తీయడం అతని అత్యధిక ప్రదర్శనగా నిలిచింది. ఈ జాబితాలో సందీప్ నాలుగో స్థానంలో నిలిచాడు.

**3. మహ్మద్ షమీ..**

ప్రపంచ కప్ 2023లో తన బౌలింగ్‌తో ప్రత్యర్థులకు చుక్కలు చూపించిన మహమ్మద్ షమీకి 2023 చాలా బాగుంది. ఈ ఏడాది షమీ 19 వన్డే మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 16.46 సగటుతో 43 వికెట్లు పడగొట్టాడు. 57 పరుగులిచ్చి 7 వికెట్లు తీయడం షమీ అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచింది. 2023 ప్రపంచకప్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కూడా నిలిచాడు.

**2. మహ్మద్ సిరాజ్..**

భారత బౌలర్ మహ్మద్ సిరాజ్ కూడా 2023లో అద్భుత ప్రదర్శన చేశాడు. ఈ ఏడాది 25 వన్డే మ్యాచ్‌లు ఆడిన అతను 44 వికెట్లు పడగొట్టాడు. 21 పరుగులిచ్చి 6 వికెట్లు తీయడం మహ్మద్ సిరాజ్ అత్యుత్తమ ప్రదర్శనగా మారింది.

**1. కుల్దీప్ యాదవ్..**

ఈ ఏడాది ప్రపంచ క్రికెట్‌లో భారత స్టార్ స్పిన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ వన్డేల్లో అత్యధిక వికెట్లు పడగొట్టాడు. ఈ ఏడాది 30 వన్డే మ్యాచ్‌లు ఆడిన కుల్దీప్ 49 వికెట్లు తీశాడు. 25 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టడం కుల్దీప్ అత్యుత్తమ ప్రదర్శనగా మారింది.

# సంక్రాంతి సినిమాలకు పెరిగిన పోటీ

### నాసామిర రంగ విడుదలపై అనుమానాలు

నాగార్జునతో కొత్త దర్శకుడు విజయ్ బిన్నీ తో చేస్తున్న 'నా సామి రంగ'విడుదల తేదీ అధికారికంగా ప్రకటించారు. జనవరి 14న సంక్రాంతి పండగ సినిమా పోటీలో ఉన్నామని చెప్పారు. ఈ సినిమా విడుదల తేదీతో ఈసారి పోటీ చాలా రసవత్తరంగా వుండబోతోంది అని పరిశ్రమలో అందరూ ఎదురు చూస్తున్నారు. మహేష్ బాబు టించిన 'గుంటూరు కారం' తేజసజ్జ నటించిన 'హనుమాన్' ఊజీనిబీపజీని జనవరి 12న విడుదల అవుతూ ఉండగా, వెంకటేష్ నటించిన 75వ సినిమా 'సైంధవ్' జనవరి 13న, అదే రోజు రవితేజ నటించిన 'ఈగిల్' కూడా విడుదలవుతోంది. ఇప్పుడు నాగార్జున సినిమా జనవి 14న విడుదలవుతోంది అని ప్రకటించారు. ఇదిలా ఉండగా ఇంకో పక్క తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అఫ్ కామర్స్ ఈ సినిమా నిర్మాతలతో సమావేశం అవుతూ వున్నారు. ఎందుకంటే కొన్ని సినిమాలకి థియేటర్స్ దొరకటం కష్టం, అందుకని తేదీలు మార్చుకోండి అని అంటున్నారు, కానీ ఎవరూ వెనక్కి తగ్గటం లేదు. అయితే తాజా సమాచారం ప్రకారం నాగార్జున 'నా సామి రంగా' సినిమా షూటింగ్ ఇంకా చాలా వుంది అని ఒక సమాచారం.








# చిరంజీవి తాజా చిత్రం


### రానా ఔట్..కునాల్ కపూర్ ఇన్




మెగాస్టార్ చిరంజీవి 'బింబిసార' సినిమా దర్శకుడు మల్లిడి వశిష్టతో ఒక ఫాంటసీ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ కూడా మొదలై, చాలా సన్నివేశాల చిత్రీకరణ కూడా జరుగుతోంది. అయితే ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభించే ముందు ఈ సినిమాలో రానా దగ్గుబాటి విలన్ గా చేస్తున్నారని ప్రచారం సాగింది. ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం రానా దగ్గుబాటి ఈ సినిమా నుండి తప్పుకున్నారని తెలుస్తోంది. ఎందుకంటే ఈ సినిమా ఫాంటసీ మూవీ అవటం, ఇందులో రానా వెయ్యబోయే పాత్ర అతను ముందు ముందు చెయ్యబోయే హిరణ్యకశిపుడి పాత్రతో పోలి ఉండటం అందుకు కారణం అని అంటున్నారు. ఈ రెండు పాత్రలు ఒకే విధంగా కనిపిస్తాయని రానా అనుకోవటంతో చిరంజీవి సినిమా నుండి రానా తప్పుకున్నారని పరిశ్రమలో ఒక టాక్ నడుస్తోంది. రానా తప్పుకోవడంతో చిత్ర నిర్వాహకులు వెంటనే అతనికి బదులు హిందీ నటుడు కునాల్ కపూర్ ని తీసుకున్నారని తెలిసింది. కునాల్ కపూర్ ఎక్కువ తెలుగు సినిమాలు చెయ్యలేదు, ఇంతకు ముందు నాగార్జున నాని లు నటించిన 'దేవదాస్' సినిమాలో ఒక పాత్ర చేసాడు. అంతే తరువాత ఇప్పుడు ఈ చిరంజీవి సినిమాలో నటిస్తున్నారు. రానా బదులుగా ఈ సినిమాలోకి వచ్చిన కునాల్ కపూర్ ఈ సినిమా కోసం షూటింగ్ కూడా మొదలెట్టేసాడు అని తెలుస్తోంది. కొన్ని రోజుల క్రితం అన్నపూర్ణ స్టూడియోలో ఈ సినిమా చిత్రీకరణలో కునాల్ కపూర్ పాల్గొన్నట్టుగా తెలుస్తోంది. ఇతను ఈ సినిమాలో విలన్ గా చేస్తున్నారు. ఈ సినిమాని యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్నారు, ఎంఎం కీరవాణి సంగీత దర్శకుడు.



# విభిన్నంగా సుందరం మాస్టర్




టాలీవుడ్ కమెడియన్ వైవా హర్ష కథనాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం సుందరం మాస్టర్ . ఈ సినిమాకు కళ్యాణ్ సంతోష్ దర్శకత్వం వహిస్తుండగా.. ఆర్టీ టీమ్ వర్క్స్ బ్యానర్ పై మాస్ మహారాజా రవితేజ నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే.. చాలా రోజుల తర్వాత ఈ సినిమా నుంచి మేకర్స్ కొత్త అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ విడుదల తేదీని రవితేజ అనౌన్స్ చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇక ఈ సినిమాలో వైవా హర్ష ఇంగ్లీష్ టీచర్‌గా కనిపించ బోతుండగా.. మిర్యాల మెట్ట అనే మారుమూల పల్లెటూరుకు సుందరం మాస్టర్ ఇంగ్లీష్ టీచర్‌గా వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ క్రమంలో అతడికి ఎదురైన సంఘటనలు ఏంటి అనేది సినిమా స్టోరీ.

# టిల్లు-2 పోస్టర్ విడుదల




టాలీవుడ్ యాక్టర్ సిద్దు జొన్నలగడ్డ టైటిల్ రోల్‌లో నటిస్తున్న సీక్వెల్ ప్రాజెక్ట్ టిల్లు 2. డోనరుడా ఫేం మల్లిక్‌రామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ కథనాయికగా నటిస్తోంది. ఈ మూవీని సితార ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన ఫన్ ట్రాక్ వీడియోతోపాటు ఫస్ట్ సింగిల్ టికెటే కొనకుండా పాటకు మంచి స్పందన వస్తోంది.ఇదిలా ఉంటే.. న్యూ ఇయర్ కానుకగా ఈ మూవీ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. ఈ పోస్టర్‌లో బెడ్‌పై టిల్లు ఉండగా.. తన ఒడిలో కూర్చొని అనుపమ ఇచ్చే లుక్ అభిమానులు మతి పోగొడుతుంది. ఇక ఈ లుక్‌లో అనుపమ టూ హాట్‌గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# 3న సైంధవ్ ట్రైలర్ విడుదల




టాలీవుడ్ స్టార్ హీరో వెంకటేశ్ నటిస్తున్న తాజా చిత్రం సైంధవ్ . యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి 'హిట్' ఫేమ్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నాడు. వెంకట్ బోయనపల్లి నిర్మాత. వెంకటేష్ నటిస్తున్న 75వ చిత్రమిది కావడం విశేషం. సంక్రాంతి కానుకగా జనవరి 13న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీకి ఇంకా 12 రోజులే ఉండడంతో చిత్ర బృందం ప్రమోషన్స్ వేగం పెంచింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్‌తో పాటు పాటలకు ఆడియోన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది. ఇదిలావుంటే.. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చారు. న్యూ ఇయర్ కానుకగా సైంధవ్ ట్రైలర్‌ను జనవరి 3న విడుదల చేయనున్నట్లు తెలిపారు. మరోవైపు ఈ సినిమా సెన్సార్ పనులు పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డ్ ఈ సినిమాకు సర్టిఫికెట్ అందించారు. 2 గంటల 15 నిమిషాల రన్‌టైమ్‌తో ఈ సినిమా వస్తోంది. ఈ విషయాన్ని చిత్రబృందం సామజిక వేదికల్లో ప్రకటించింది. ఈ పాన్ ఇండియా మూవీని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి భారీ స్థాయిలో నిర్మిస్తుండగా, సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నాడు.




# దేవర నుంచి ఎన్టీఆర్ లుక్స్

ఎన్టీఆర్ హీరోగా,జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న 'దేవర'చిత్రం అప్‌డేట్ గురించి ప్రేక్షకులు, అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. కొత్త సంవత్సరం వచ్చిన వేళ టీజర్, గ్లింప్ ఏదైనా వదులుతారేమో అని ఎదరుచూశారు. కానీ ఎన్టీఆర్ కొత్త లుక్‌తో కూడిన పోస్టర్‌ను విడుదల చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. దాంతో అభిమానులకు ఓ శుభవార్త కూడా చెప్పారు. ఈ నెల 8న పవర్‌ఫుల్ గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఎలక్ట్రిఫైయింగ్ దేవర ఈయర్' అంటూ ఎనిమిదో తేదిన సాలిడ్ గ్లింప్స్ రాబోతోంది అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. పడవ మీద రౌద్రంగా చూస్తూ నిల్చున ఎన్టీఆర్ లుక్ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తోంది. ఆమెకిది తెలుగులో తొలి చిత్రం. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధా ఆర్ట్స్ పతాకంపై సుధాకర్ మిక్కిలినేని, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్నారు.